దత్తత ఒక వరం

కడప : పిల్లలు లేని వారికి పిల్లలను పొందేందుకు దత్తత కార్యక్రమం అనేది ఒక వరం లాంటిదని శిశు గృహ మేనేజర్ ఎం. కుమారి అన్నారు. అంతర్జాతీయ దత్తత మాసోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా సమగ్ర బాలల పరిరక్షణ సంస్థ, శిశు గృహ, జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు, కళాశాల సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం. కుమారి మాట్లాడుతూ దత్తత కార్యక్రమం ద్వారా బిడ్డలు పొందే వరాన్ని ప్రభుత్వం అందించడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. కలెక్టర్, అధ్యక్షులు నుండి చట్టబద్ధమైన దత్తత ఇస్తారని చెప్పారు. అనధికారికంగా దత్తత తీసుకోవడం చట్టరీత్యా నేరం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జి. మహేశ్వర, వినోద్ కుమార్, సోషల్ వర్కర్ పద్మిని, జిల్లా సమగ్ర బాలల పరిరక్షణ విభాగం, జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి సంస్థ సిబ్బంది, కళాశాల సిబ్బంది సుబ్బ నరసయ్య, అనంతలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు పిలుపు

ఐక్యతను చాటుతున్న వామపక్ష ట్రేడ్ యూనియన్, రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 27, 28న విజయవాడలో నిర్వహించే మహా ధర్నా జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబులు పిలుపునిచ్చారు. వామపక్ష కార్మిక, రైతు సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సోమవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు. సదస్సుకు సిఐటియు రాష్ట్ర ఉపాధ్య క్షులతో పాటు ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, రైతు సంఘాల రాష్ట్ర కార్యదర్శులు రాజశేఖర్, రామచంద్రయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు, పేదలు, కార్మికులు, సామాన్య ప్రజల సమస్త ప్రయోజనాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. బ్యాంకులలోని లక్షల కోట్ల రూపాయలను కార్పొరేట్లకు ఉదారంగా అందజేస్తూ, ఈ 9 సంవత్సరాల కాలంలో దాదాపు రూ.12 లక్షల కోట్ల రుణాలను రైటాఫ్ పేరుతో రుణమాఫీ చేసిందని చెప్పారు. వ్యవసాయ సంక్షోభం ఫలితంగా అప్పుల ఊబిలో కూరుకు పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల రుణాలు మాఫీ చేయడానికి మోడీ ప్రభుత్వానికి చేతులు రావడం లేదన్నారు. కార్పొరేట్ కంపెనీల రుణాలు మాఫీ చేయడం కాదు, రైతుల రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఓడరేవులు, ఎయిర్ పోర్టులు, విద్యుత్ సంస్థలు, రైల్వే, బొగ్గు గనులు, చివరకు ఆదివాసి, గిరిజనుల అటవీ భూములపై హక్కులను హరిస్తూ తాజాగా అటవీ చట్టానికి సవరణ పాస్ చేసిందని విమర్శించారు. ఈ చర్యలన్నీ కార్పొరేట్లకు ప్రత్యేకంగా మోడీ మానస పుత్రుడు గౌతమ్ అదానీని ప్రపంచ కుబేరులలో మొదటి స్థానానికి చేర్చేందుకు దోహద పడ్డాయన్నారు. సదస్సులో సిపిఐ జిల్లా కార్యదర్శి జి చంద్ర, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి మనో హర్, అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, రైతు సంఘాల జిల్లా కార్యదర్శులు దస్తగిరి రెడ్డి, సుబ్బారెడ్డి, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివకుమార్, అన్వేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణయ్య, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి డబ్ల్యూ రాము, ఎఐటియుసి నగర అధ్యక్షులు మద్దిలేటి, అంగన్వాడీ యూనియన్ వర్కర్స్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీదేవి, కార్యదర్శులు లక్ష్మీదేవి, మంజుల, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎఫ్ఐఆర్ కాపీలు దహనం

కేంద్ర ప్రభుత్వం న్యూస్ క్లిక్ మీడియా సంస్థ అధిపతి ప్రబీర్ పురకాయస్థపై పెట్టిన అక్రమ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీలను సోమవారం పాత బస్టాండ్‌లో దహనం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం న్యూస్ క్లిక్ యాజమాన్యంపై ఎఫ్ఐఆర్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఉత్తరప్రదేశ్‌లోరైతులపై దాడి చేసి చంపిన వారిని తక్షణమే అరెస్టు చేయాలన్నారు.

ప్రత్యేక ప్రాధాన్యతతో ఆరోగ్య సురక్ష : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

5వ విడత నిర్వహించబోయే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రత్యేక ప్రధాన్యతతో నిర్వహించాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం తాడేపల్లి నుండి 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంపై ముఖ్యమంత్రి నిర్వహించిన విసికి కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాల్ నుంచి కలెక్టర్, జెసి, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ హాజరయ్యారు. సీఎం విసి ముగిసిన అనంతరం. సిఎం అందించిన మార్గదర్శకాల మేరకు సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతతో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షను ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జిల్లాలో అత్యంత ప్రధాన్యతతో క్షేత్ర స్థాయిలో అమలవుతుండడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ప్రస్తుతం 5వ దశలో జరుగుతున్న 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం జిల్లాలో చివరి దశలో ఉందని, ఇప్పటికే హెల్త్ క్యాంపులు పూర్తి చేశారని తెలిపారు. ఆరోగ్య సమస్యలు గుర్తించిన వారిక రెఫరల్ ఆసుపత్రుల్లో అందించే చర్యలను వేగవంతం చేయాలన్నారు. వచ్చే ఏడాది జనవరి నుండి క్యాంపులు తిరిగి నిర్వహిస్తారన్నారు. ప్రతి కుటుంబాన్ని ఆరోగ్య సురక్ష ద్వారా జల్లెడ పట్టి అర్హులైన వారందరికీ వైద్య పరీక్షలు చేయించి వారి ఆరోగ్య రిపోర్ధులను నమోదు చేయాలన్నారు. జనవరి నుంచి నూతన ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేస్తారన్నారు. అందుకు సంబంధించి వైద్యఆరోగ్య శాఖ అధికారులు, సంబంధిత డేటాను అప్ డేట్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్‌పి సిఇఒ సుధాకర్ రెడ్డి, సిపిఒ వెంకట్రావు, అదనపు డిఎంహెచ్ఒ డాక్టర్ ఉమామహేశ్వర్, ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ బాలాంజనేయులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

వీడియోకాన్ఫరెన్సులో పాల్గొన్న కలెక్టర్, జెసి

పక్కా గృహాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎర్రగుంట్ల మండలం చిలమకూరు గ్రామం యానాది కాలనీలో 19మంది ఎస్‌టి కుటుంబాలకు పక్కా గృహాలు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామ మోహన్, జిల్లా కమిటీ సభ్యుల అన్వేష్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చిలమకూరు ఎస్‌టి కాలనీ మహిళలు సిపిఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ చిలమకూరు కాలనీలో నివాసం ఉన్న కుటుంబాలు తొమ్మిదేళ్లుగా బేస్‌మట్టాలు వేసుకున్నాయని చెప్పారు. వారికి పక్కా గృహాలు మంజూరు చేయటంలో గత టిడిపి ప్రభుత్వం, ప్రస్తుత వైసిపి ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. అధికారులు ఎస్‌టిల పట్ల వివక్ష చూపిస్తున్నారని తెలిపారు. వెంటనే పక్కా గృహాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు గడప గడపకు కార్యక్రమంలో తిరుగుతున్నారే తప్ప సామాన్య ప్రజల సమస్యలు మాత్రం పరిష్కరించడం లేదన్నారు. కాలనీలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతోందని, సర్వేర్‌తో సర్వే చేయించాలని హద్దులు చూపించాలని ఎర్రగుంట్ల తహశీల్దార్ యానాది వినతి పత్రాలు ఇచ్చినా స్పందించడం లేదని వాపోయారు. యానాది కాలనీ ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిఆర్ఒకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో యానాది కాలనీ మహిళలు సుభద్రమ్మ, దేవి, వెంకటసుబ్బమ్మ, రమాదేవి, తిరుమలమ్మ పాల్గొన్నారు.

జిల్లాలో 9,10న సిఎం జగన్ పర్యటన

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 9, 10 తేదీల్లో పులివెందులలో పర్యటించనున్నారు. 9వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నమయ్య జిల్లా నుంచి హెలికాప్టర్ ద్వారా పులివెందులలోని బాక్రాపురం హెలిపాడ్‌కు చేరుకొని 1.40 నిమిషాలకు శ్రీకృష్ణ దేవస్థానాన్ని ప్రారంభిస్తారు. అనంతరం 2.00 గంటలకు ఏపీ కార్లకు చేరుకుని శ్రీ స్వామి నారాయణ గురుకుల పాఠశాలకు భూమి పూజ చేస్తారు. తర్వాత 2.20 గంటలకు వ్యవసాయ, ఉద్యానవన కళాశాల భవనాలను ప్రారంభిస్తారు. 2.40 గంటలకు చిత్రలేఖన పరీక్ష కేంద్రాన్ని, 2.55 గంటలకుఆదిత్య బిర్లా యూనిటీను పరిశీలిస్తారు. అక్కడ నుంచి 3.20 గంటలకు శిల్పారామం చేరుకుని ప్రారంభిస్తారు. 3.50 గంటలకు ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రానికి చేరుకుని రాత్రి అక్కడే బస చేస్తారు. 10న ఉదయం 8.40 నిమిషాలకు ఇడుపులపాయలోని ఆర్కె వ్యాలీ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభిస్తారు. తర్వాత ఇడుపులపాయలోని ఏకో పార్క్ చేరుకుని వేముల మండల ప్రజా ప్రతినిధులు, నాయకుల సమావేశంలో పాల్గొంటారు.11.55 నిమిషాలకు కడప విమానాశ్రయానికి చేరుకుని తాడేపల్లి నివాసానికి బయలుదేరుతారు.

పేదల ఇళ్లు కూల్చడం చట్ట విరుద్ధం

బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

పేదల ఇళ్లు కూల్చిన ఏ ప్రభుత్వమైనా ప్రజా తీర్పుతో పశ్చాతపపడాల్సి వస్తుందని, వారి ఇళ్లు కూల్చడం చట్ట విరుద్ధమని, బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. జిబి కాలనీలో పేదలు నిర్మించుకున్న ఇళ్లను తహశీల్దార్ దగ్గరుండి కూల్చి వేసినందుకు నిరసనగా సోమవారం ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయ ఎదుట సిపిఎం మండల కమిటీ కార్యదర్శి ఎన్.భైరప్రసాద్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శితోపాటు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఎ.సత్తార్, బిఎస్‌పి బద్వేలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి సొద్దల పెంచలయ్య ధర్నాను సందర్శించి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం కడప జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మండలంలోని, రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని రెవెన్యూ స్థలం సర్వేనెంబర్ 1263 లోని 54 ఎకరాలలో 244 మంది పేదలు గుడిసెలు వేసుకొని నేటికీ 15 సంవత్సరాలు దాటిందని పేర్కొన్నారు. వారి కష్టార్జితంతో, కూడబెట్టుకున్న డబ్బులతో ఇళ్లను నిర్మించుకున్నారని తెలిపారు. వీరిలో అధిక శాతం మంది ఉపాధి కోసం వలస కార్మికులుగా బయట ప్రాంతాలకు వెళ్లి , మూడు నెలలకు, ఆరు నెలలకు ఒకసారి ఇంటికి వస్తారని, మూడు నెలలు ఇక్కడే ఉండి మళ్లీ ఉపాధికి వెళ్తారని తెలిపారు. గతంలో పక్కా భవనాలు, కనీస మౌలిక వసతుల కోసం వారు రెవెన్యూ అధికారులకు విన్నవించుకున్నా ప్రయోజనం లేదని వాపోయారు. పైగా ఇప్పుడు వారు స్థానికంగా లేని సమయంలో ఇళ్లను కూల్చడం దారుణమని వాపోయారు. ప్రభుత్వాల పాలకుల ప్రశంసల కోసం తాపత్రయపడే ఉన్నతాధికారులు పేదల ఇళ్లను కూల్చడం ఆక్షేపనీయమన్నారు. పాలకులు ప్రజా రంజకంగా పరిపాలించకపోతే ప్రజలే పరాజితులను చేస్తారని హెచ్చరించారు. ఏ ప్రభుత్వమైనా పేదల అభివృద్ధి విస్మరిస్తే పతనం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో గౌసియా బేగం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు దాసరి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అన్వర్ బాషా, టౌన్ అధ్యక్షుడు రఫీ,లక్ష్మయ్య, బాధితులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న బాధితులు, అఖిలపక్ష నాయకులు

ప్రతి పాఠశాలలోనూ 'ఆజాద్' జయంతిని నిర్వహించాలి

ప్రజాశక్తి - కడప

ఈనెల 11న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని నగరంలో ఉన్న ప్రతి పాఠశాలల్లో నిర్వ హించాలని వైసిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ అన్నారు. రాయల్ కరీం సేవా సమితి ఆధ్వర్యంలో తయారు చేసిన ఆజాద్ పోస్టర్లను వారి కార్యాలయంలో సోమవారం అఫ్జల్ ఖాన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంత పవిత్రమైన మక్కానందు మౌలానా అబుల్ కలాం జన్మించారని అన్నారు. మన భారత రాష్ట్రానికి తొలి విద్యాశాఖ మంత్రిగా సేవలందించిన ఆజాద్ జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అఫ్జల్‌ఖాన్

అవుట్ సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలి

కడప అర్బన్ : అవుట్ సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నగర అధ్యక్షుడు సుంకర రవి డిమాండ్ చేశారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను, కార్మికులను, రెగ్యులర్ చేయాలని కోరారు. కోవిడ్ -19 కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలని, పిహెచ్ డ్రైవర్లకు హెల్త్ అలవేన్స్ ఇవ్వాలని పేర్కొన్నారు. వాహనాలు పూర్తి స్థాయిలో రిపేర్లు కావడం లేదని, అడిషనల్ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేయాలని తెలిపారు. క్లాప్ ఆటో డ్రైవర్‌కు రూ. 18500 ఇవాలని చెప్పారు. ప్రభుత్వం ప్రకటించిన పర్మినెంట్ ఉద్యోగులకు ఇంటి స్థలం, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, కార్మికులకు ఇవ్వాలని పేర్కొన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయించడంలో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లా సహాయ కార్యదర్శి కంచుపాటి తిరుపాల్ మాట్లాడుతూ కమిషనర్ కార్మికులను రెగ్యులర్ చేసే అంశం, పనికి తగ్గ వేతనం ఇవ్వాలని తెలిపారు. మునిసిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని డిమాండ్ చేశారు. వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేని పక్షంలో నిరవధిక సమ్మె నిర్వహిస్తామని చెప్పారు. అప్పటికి కార్మికులను రెగ్యులర్ చేయకపోతే ఆమరణ నిరాహార దీక్షకి సిద్ధపడతమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ధర్నా శిబిరం వద్దకు ఎంహెచ్ఒ విచ్చేసి కార్మికుల సమస్యలను విన్నారు. వారు సానుకూలంగా స్పందించి తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వడ్లపల్లి శ్రీధర్ బాబు, గున్న బాలాజీ,గోపి పెద్దన్న,పెంచలయ్య,నరిసిములు, సంకర కిరణ్ కుమార్, ఆనంద్,శి వ, కార్మికులు పాల్గొన్నారు.

ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

కడప : ప్రతి సోమవారం 'స్పందన' కార్యక్రమంతో పాటుమండల స్థాయిలో నిర్వహిస్తున్న "జగనన్నకు చెబుదాం" అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ వి.విజయ్ రామరాజుతోపాటు జెసి జి.గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ ఫిర్యాదులకు అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

అసమానతలు లేని అభివృద్ధిని సాధిద్దాం

కడప అర్బన్ : విభజన చట్టంలోని హామీల సాధన కోసం అసమానతలు లేని రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకోసం ఈనెల 15న నిర్వహించబోయే చలో విజయవాడకు ఇంటికి ఒకరు, ఊరు నుంచి ఒక బండి చొప్పున ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని సిపిఎం నగర్ కమిటీ సభ్యులు డి.ఎం. ఓబులేసు, డాక్టర్ ఎజాస్ అహ్మద్ పిలుపునిచ్చారు. సోమవారం రవీంద్ర నగర్‌లో ఫయాజ్ ఆస్పత్రిలో సిపిఎం నాయకులు విజయ్, జగదీష్, ఉదయ్‌తో కలిసి పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నాయకులు, ప్రత్యేక హోదా, పోలవరం జాతీయ ప్రాజెక్టు, కడప ఉక్కు ఫ్యాక్టరీ, రామాయపట్నం మేజర్ పోర్టు, రాజధాని నిర్మాణం, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజి, కేంద్ర విద్యాసంస్థల ఏర్పాటు, కడప ఉక్కు, రైల్వే జోన్ వంటి విభజన హామీలలో ఏ ఒక్కటీ అమలు కాలేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేసిన బిజెపి అంతటితో ఆగకుండా మన రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి గుండెకాయ లాంటి విశాఖ ఉక్కును తెగనమ్మడానికి తయారైందని తెలిపారు. గతంలో విశాఖ ఉక్కు సాధన కోసం ఎన్‌టిఆర్ ప్రభుత్వాన్ని అక్రమంగా రద్దు చేసినప్పుడు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం కోసం, చంద్రబాబు విద్యుత్ ఛార్జీలు పెంచినప్పుడు బషీర్ బాగ్ పోరాటంలో తెలుగువాడి సత్తా ఏమిటో చూపించామని పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ అలాంటి మరొక మహోద్యమం కోసం సిపిఎం ప్రజారక్షణ భేరి మోగిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్రీను, సునీల్, రెబ్బ నరసింహులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

చెన్నూరు : చెన్నూరు బెస్త కాలనీకి చెందిన ముగ్గురు యువకులు కొంతకాలం కిందట పాలెం పల్లె వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారికి సిఎం సహాయనిధి నుంచి రూ. 6 లక్షలు మంజూరయ్యాయి. సోమవారం కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. ప్రమాదం జరిగిన సమయంలో వారి ఆరోగ్యశ్రీ వర్తించకపోవడంతో ఈ విషయాన్ని స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి దృష్టికి తీసుకపోగా మంజూరు చేయించారు. ఆరు లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్, సొసైటీ ప్రెసిడెంట్ అల్లి శ్రీరామ్మూర్తి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుబ్బయ్య, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

హౌసింగ్ పనులు త్వరతగతిన పూర్తిచేయాలి

కడప : జగనన్న కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న హౌసింగ్ పనులను త్వరతగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని బోర్డ్ రూమ్ హాలులో హౌసింగ్, జగనన్న ఆరోగ్య సురక్ష, జగనన్నకు చెబుదాం, కార్యక్రమాలపై నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ట్రైన్ డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, డిఆర్ఒ గంగాధర్ గౌడ్, హౌసింగ్ పీడి కృష్ణయ్యలతో కలిసి మండల అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా జగనన్న హౌసింగ్ లే అవుట్లలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను నిర్దేశిత గడువు లోపు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇకెవైసి ప్రక్రియలను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో కడప, బద్వేలు, పులివెందుల, జమ్మలమడుగు ఆర్‌డిఒలు మధుసూధన్, వెంకట రమణ, వెంకటేష్, శ్రీనివాసులు, అధికారులు హాజరయ్యారు.

క్రైస్తవ సింబాలిక నమూనాను ఏర్పాటు చేయాలి

కడప : కడప నగరంలో క్రైస్తవ సింబాలిక నమూనాలు ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ నగర కమిటీ ఆధ్వర్యంలో క్రైస్తవ పాస్టర్లు కడప మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ పాస్టర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మల్లెం విజయభాస్కర్ మాట్లాడుతూ కడప నగరంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సందర్భంగా క్రైస్తవుల కోరిక మేరకు ఏదో ఒక సర్కిల్లో క్రైస్తవ 'సింబాలిక' నమూనాను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కమిషనర్ స్పందించి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా క్రైస్తవ పాస్టర్లు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎపిపిఎఫ్ నగర కమిటీ అధ్యక్షులు పాస్టర్ సుధీర్ కుమార్, సెక్రెటరీ పాస్టర్ డేవిడ్ రాజ్, బిషప్ కె.శామ్యూల్ బాబు, దేవన్న, పాస్టర్ కె. దానం బాబు , కడప సిటీ ఇండిపెండెంట్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బ్రదర్ షడ్రక్ రాజు, పాస్టర్ విజయ శేఖర్, పాస్టర్ కస్తూరి సుధాకర్, పాస్టర్ జాన్ తిమోతి, బ్రదర్ సందీప్ రాజు, పాస్టర్ అమర్నాథ్, పాస్టర్ విజయ్ కుమార్, పాస్టర్ దేవరాజు, పాస్టర్ జయకుమార్, బ్రదర్ పుష్ప రాజు, సిస్టర్ రూతు సుశీల, సిస్టర్ రాజకుమారి పాల్గొన్నారు.

ఎం.ఎస్.రాజుకు సన్మానం

ప్రజాశక్తి - కడప అర్బన్

టిడిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఎం.ఎస్ రాజు చేపట్టిన ప్రజాసామ్య పరి రక్షణ సైకిల్ యాత్ర ముగింపు సందర్భంగా మంగళగిరి టిడిపి సెంట్రల్ కార్యాలయంలో కడప ఎస్‌సి సెల్ అధ్యక్షుడు ఇల్లూరు ఓబులేసు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ న్యాయవాది గడ్డ గుర్రప్ప, రాష్ట్ర లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ రాజశేఖర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాస పేట శివ, యం.రాయుడు, పార్లమెంట్ ఎస్‌సి సెల్ కార్యదర్శి గడ్డం శ్రీను పాల్గొన్నారు.

ఎం.ఎస్. రాజును సన్మానిస్తున్ననాయకులు

గుండెపోటుతో ఇఒపిఆర్‌డి మృతి

కాశినాయన : మండలంలో నర్సాపురం గ్రామానికి చెందిన సంగటి సత్య సుదర్శన్‌రావు కర్నూలు జిల్లా చాగలమర్రి మండలంలో ఇఒపిఆర్‌డిగా పనిచేస్తూ పనిచేస్తూ ఆదివారం రాత్రి గుండెపోటుతో నంద్యాలలో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బంధువులు మృతదేహాన్ని స్వగ్రామమైన నరసాపురానికి తీసుకువచ్చారు. మృతదేహానికి చాగలమర్రి మండలం రాజకీయ నాయకులు, స్నేహితులు నివాళులర్పించారు.

విద్యా రంగ సమస్యల పరిష్కారంలో

సిఎం జోక్యం చేసుకోవాలి

చెన్నూరు : విద్యా రంగ సమస్యల పరిష్కారంలో సిఎం జోక్యం చేసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు వీరనారాయణ పేర్కొన్నారు. సోమవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ సంస్కరణల పేరుతో విద్యా రంగాన్ని సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసే సాకుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు. పాలకుల సంస్కరణలు ప్రయివేట్, కార్పొరేట్ శక్తులకు అనుకూలముగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా రంగ నిర్వహణ బాధ్యతల నుంచి తప్పుకునేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. అందులో భాగంగానే ఇప్పటికే ప్రాథమిక విద్యకు పాడె కట్టారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకపక్క నాడు - నేడు పేరుతో ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి పరుస్తూనే, మరోపక్క ప్రభుత్వ విద్యా రంగం బలహీనపడేందుకు కుట్రలు చేస్తుందని తెలిపారు. మున్సిపల్ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలోనూ చొరవ చూప లేదన్నారు. ఉద్యోగులకు పిఆర్‌సి, డిఎ, సరెండర్ లీవ్ బకాయిలను చెల్లించకపోవడం దారుణమని వాపోయారు. ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతి ప్రభుత్వం అని పేర్కొంటూనే ఉద్యోగులను నిలువునా దగా చేస్తున్నారని విమర్శించారు.

టిడిపితోనే అభివృద్ధి సాధ్యం

వల్లూరు : మండలంలోని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే టిడిపి గెలుపుతోనే సాధ్యమవుతుందని టిడిపి మండల అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆదినిమ్మాయిపల్లిలో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు టిడిపి చేసే అభివృద్ధి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం దారుణాలకు ఒడిగడుతోందని, పేద, మధ్యతరగతి ప్రజలకు అన్యాయం చేసిందని చెప్పారు. విద్యుత్ ఛార్జీలు అమాంతంగా పెంచేసిందని వాపోయారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుత్త నరసింహారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 123వ బూత్ ఇన్‌ఛార్జి మల్లికార్జునరెడ్డి, రమణారెడ్డి, శివప్రసాద్రెడ్డి ,రవిశంకర్ యాదవ్, గోపాల్, తెలుగు యువత అధ్యక్షుడు నాగ సుబ్బారెడ్డి, చిట్టి బాబు అబ్దుల్ రసూల్, మాధవరెడ్డి, ఓబులేష్ యాదవ్ పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

కడప అర్బన్ : ఈనెల 9న మదనపల్లెలో నిర్వహించే రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు కడప నగరంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జయ నగర్ కాలనీ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యవతి తెలిపారు. వీరు ఈనెల 4 న కడప నగరంలోని విద్యా మందిర్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో అండర్ -14, అండర్ -17 బాలికల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపిక అయినట్లు పేర్కొన్నారు. ఫిజికల్ డైరెక్టర్స్ వెంకట సుబ్బమ్మ, ఉమామహేశ్వరి ని ప్రధానో పాధ్యాయురాలు అభినందించారు.

బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

గ్లోబల్ స్టూడెంట్‌గా తీర్చిదిద్దాలి : పిఒ

ప్రజాశక్తి- కడప అర్బన్

జిల్లాలోని పాఠశాలల్లో చదివే విద్యార్థులను గ్లోబల్ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని సర్వశిక్ష అభియాన్ జిల్లా ప్రాజెక్టు అధికారి ఎ.ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాలలో లిటరసీ, న్యూమారసిలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖలో చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్స్, సూపర్‌వైజర్లు, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఆరు రోజులపాటు రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా విద్యా శాఖ అధికారి, జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి, ఐసిడిఎస్ పీడీ, శ్రీ లక్ష్మీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, జ్ఞానంతో పాటు లోకజ్ఞానం తెలియజేయాలన్నారు. ప్రాంతీయ పథక సంచాలకులు వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ మూడు నుంచి ఎనిమిది సంవత్సరాల వయస్సు గల పిల్లలు అందరూ తప్పకుండా చదవడం, రాయడం నేర్పించడమే శిక్షణ ముఖ్య ఉద్దేశమన్నారు. డిఇఒ మాట్లాడుతూ చిన్న పిల్లలకు ఆటపాటలు, కృత్యాలు, కథల ద్వారా బోధన చేసినట్లయితే వాళ్ళు చక్కగా అవగాహన చేసుకుని నేర్చుకోవడానికి వీలవుతుందన్నారు. ఐసిడిఎస్ పీడీ మాట్లాడుతూ కృత్యాల ద్వారా ఎప్పుడైతే బోధన చేస్తారో పిల్లలు పాఠశాల రావడానికి ఆసక్తి చూపుతారన్నారు. శిక్షణా కార్య క్రమానికి పర్యవేక్షకురాలిగా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ధనలక్ష్మి, రామాంజనేయ రెడ్డి, విజయలక్ష్మి, కీరిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

19న యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-కడప అర్బన్

నగరంలోని యుటిఎఫ్ భవన్‌లో ఈనెల 19న నిర్వహించబోయే జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు పిలుపునిచ్చారు. సోమవారం యుటిఎఫ్ భవన్‌లో జిల్లా కౌన్సిల్ సమావేశాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది నవంబర్‌లో నిర్వహించే జిల్లా కౌన్సిల్ సమావేశాలలో విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లు, విద్యారంగం పట్ల, ఉపాధ్యాయుల పట్ల పాలకవర్గాలు అవలంభిస్తున్న విధానాలపై చర్చించి ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పోరాట కార్యక్రమాలను రూపొందించే వేదికగా జిల్లా కౌన్సిల్ సమావేశాలను నిర్వహిస్తామన్నారు. సమావేశంలో ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కర్తవ్యాలను రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, పి.సుజాత రాణి, జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎల్.చంద్ర ఓబుల్ రెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి బి.రాజశేఖర్ రాహుల్, నాయకులు ఎ.డి. దేవదత్తం, సరస్వతి పాల్గొన్నారు.

బిసి మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని వినతి

ప్రజాశక్తి-కడప సిటీ

చట్ట సభల్లో బిసి మహిళలకు దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని సోమవారం స్పందన కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు డిఆర్ఒ గంగాధర్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 30 కోట్లకుపైగా వెనుకబడిన తరగతులకు చెందిన ఒబిసి మహిళలను గుర్తించి ప్రస్తావించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. బిసిలకు సామాజిక న్యాయం జరగాలంటే చట్ట సభల్లో బిసిలకు రిజర్వేషన్ కల్పించాల్సిన అవసరమెంతైనా ఉందని పేర్కొన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు వల్లూరు నారాయణమ్మ, పి జై శ్రీ జింక జయలక్ష్మి, ధనలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె సుధాకర్, జిల్లా గౌరవ సలహాదారులు సుంకేసుల ఖాదర్‌బాషా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాగరాజు ఉన్నారు.

వాలీబాల్ పోటీల్లో జాతీయ స్థాయికి 'మేధా' విద్యార్థి

ప్రజాశక్తి - చాపాడు

ఎస్‌జిఎఫ్ అండర్-19 బాలుర విభాగంలో వాలీబాల్ ఎంపికలు తిరుపతిలో నిర్వహించారు. ఈ ఎంపికల్లో మేధా జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ సిఇసి మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎ.సి.కె.వెంకటేష్ జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ చెన్నంశెట్టి నరసింహులు, కరస్పాండెంట్ సావిత్రి, కళాశాల వైస్ చైర్మన్ నరసింహ లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ ఫిజికల్ డైరెక్టర్, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

ఎ.సి.కె.వెంకటేష్

త్రోబాల్ పోటీలకు నక్షత్ర ఎంపిక

ప్రజాశక్తి - చక్రాయపేట

మండలంలోని మహదేవపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.నక్షత్ర రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందని ప్రధానోపాధ్యాయులు రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గత నెల 31న రామాపురం మం డలం నీలకం ఠరావుపేట హైస్కూల్లో జరిగిన ఎస్ జిఎఫ్ త్రో బాల్ ఎంపికల్లో తమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పి.నక్షత్ర ఎంపికైందన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రవికుమార్, పీడీ ఓబులేసు, ఉపాధ్యాయులు శీను, ఎరికలరెడ్డి విద్యార్థినిని అభినందించారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు వివేకానంద విద్యార్థులు

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు వివేకానంద పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ రామాం జనేయరెడ్డి తెలిపారు. జిల్లాస్థాయిలో జరిగిన ఎస్‌జిఎఫ్ పోటీల్లో ఖోఖో, బాస్కెట్‌బాల్ క్రీడల్లో స్వామి వివేకానంద విద్యార్థులు ప్రతిభ చూపడంతో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఖోఖోలో అండర్-17 విభాగంలో మహేశ్వర్, అండర్-14 విభాగంలో అంజన్ కుమార్‌రెడ్డి, సాహిత్యలు ఎంపికైనట్లు తెలిపారు. బాస్కెట్‌బాల్ అండర్-17 విభాగంలో విష్ణువర్ధన్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఓంకార్ ఎంపికయ్యారని చెప్పారు. అండర్-14 విభాగంలో ప్రవీణ్ కుమార్, హాసిని ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా పిఇటి వెంకట కృష్ణ, అనంతరం కరస్పాండెంట్, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.

విద్యార్థులతో కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మూడవ పట్టణ సిఐ వెంకటరమణ సూచించారు. మంచి అలవాట్లు పెంచుకోవాలని సోమవారం స్థానిక బద్వేలుపల్లిలో ఉన్న డీపీ కళాశాలలో విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన యాంటీ డ్రగ్స్, డిశ యాప్, ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ గురించి అవగాహన కల్పించారు. కళాశాలలో ర్యాగింగ్‌కు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. దిశ యాప్ సమస్యలలో ప్రతి ఒక్కరూ వారి వారి స్మార్ట్ ఫోన్‌లలో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. దీన్ని అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాలని ఆయన కోరారు. ఇల్లు వదిలి దూర ప్రాంతాలకు వెళ్లిన వస్తే హెచ్ఎంఎస్ యాప్ ద్వారా పోలీస్ సేవలు వాడుకోవచ్చని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సిఐ వెంకటరమణ

రేపు కాంగ్రెస్ బహిరంగ సభ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

రాష్ట్ర కాంగ్రెస్ పిలుపు మేరకు ఈ నెల 8న జరగనున్న పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పలువురు కాంగ్రెస్ నాయకులు పిలుపు నిచ్చారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి నజీర్ మాట్లాడుతూ 8న మధ్యాహ్నం 3గంటలకు వన్‌టౌన్ సర్కిల్ నుండి ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్రంలో కరువు తాండవిస్తున్నా ముఖ్యమంత్రి జగన్ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. వెంటనే కరువు మండలాలను ప్రకటించి ప్రభుత్వమే పంటలను ప్రోత్సహించాలన్నారు. విద్యుత్ కోతలను నివారించాలన్నారు. ఉపాధి పనులను ప్రారంభించాలన్నారు. ర్యాలీ అనంతరం బహిరంగ సభను నిర్వహిస్తామని తెలిపారు. పట్టణాధ్యక్షుడు జిలాన్ మాట్లాడుతూ కార్యక్రమానికి ప్రజలు, మీడియా చైర్మన్ తులసిరెడ్డి, పిసిసి ఉపాధ్యక్షులు నజీబ్‌అహ్మద్, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు హాజరవుతారన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు సైమన్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నజీర్

మహిళలకు ఉచిత హెచ్‌పి గ్యాస్ కనెక్షన్లు

శ్రీ సాయి హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల నియోజకవర్గం పరిధిలోని మహిళలకు శ్రీసాయి హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీలో అందిస్తున్న ఉచిత గ్యాస్ కనెక్షన్లను అవకాశాలను సద్వినియోగం చేసుకో వాలని యాజమాన్యం కోరింది. సోమవారం పులి వెందుల నారాయణ పాఠ శాల సమీపంలో ఉన్న శ్రీ సాయి హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా ఇం డియా మొత్తం పైన 75 లక్షల హెచ్‌పి గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఉచిత కనెక్షన్, రెగ్యులేటర్, స్టవ్, రెగ్యులేటర్, పైపు స్టవ్ పంపిణీ చేస్తున్నామన్నారు. తగిన పత్రాలతో శ్రీ సాయి హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీని సంప్రదించాలని సూచించారు. వివరాలకు 90009 80887 సంప్రదించవలసిందిగా శ్రీ సాయి హెచ్‌పి గ్యాస్ యాజమాన్యం రాజ్యలక్ష్మి కోరారు.

వైసిపి మోసాలను ప్రజలకు వివరించాలి

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్రంలోని అధికార వైసిపి మోసాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని టిడిపి వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గిడ్డంగివారిపల్లె గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో, చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు అధికార దాహంతో టిడిపి శ్రేణులను అణగదొక్కేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గోపాల్‌రెడ్డి, శివసాగర్‌రెడ్డి, గణేష్ నాయక్, గుప్పల మురళి, మహమ్మద్ ఇనాయతుల్లా, మడక శ్రీను, దణ్ణా గోవింద్, నామా వేమా నారాయణ, ఇలియాస్, నాగభూషణం, ఈశ్వరయ్య, నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన బంగారు నగలకు కేరాఫ్ 'క్రౌన్ జువెలర్స్'

- దుకాణం యజమాని ఎం.సమీర్ ఖాన్

ప్రజాశక్తి - కడప

స్వచ్ఛమైన బంగారు నగలు, ఆభరణాలకు పేరెన్నిక గల షోరూమ్ 'క్రౌన్ జువెలర్స్' అని ప్రొప యిటర్ ఎం. సమీర్ ఖాన్, పి. ఖాదర్‌ఖాన్, డి. ఫైరోజ్ ఖాన్ తెలిపారు. ఇటీవల వారు ప్రజాశక్తికి 'క్రౌన్ జువెలర్స్' ప్రత్యేకతలను వివరిం చారు. నగరంలోని వై.వి. స్ట్రీట లో ఆకుల రాజమోహన్ కాంప్లెక్స్ రూమ్‌లో 'క్రౌన్ జువెలర్స్ షోరూమ్'ను 2022 అక్టోబరు 7న ఏర్పాటు చేశామన్నారు. తమ షోరూమ్‌లో స్వచ్ఛమైన (ప్యూర్) 916 హాల్ మార్క్ (ఐఎస్ఐ బ్రాండ్) బంగారు నగలు, ఆభరణాలు సరసమైన ధరలకు లభిస్తాయని వారు తెలిపారు. అన్ని శుభకార్యాలకు, పండుగలకు మహిళలు నచ్చే, మెచ్చే విధంగా అన్ని రకాల డిజైన్లలో బంగారు నగలు, ఆభరణాలు అందుబాటులో సరసమైన ధరలకు లస్తున్నాయని చెప్పారు. బంగారు నగలతో పాటు వెండి ఆభరణాలు కూడా తమ వద్ద లభిస్తాయని అన్నారు. బంగారు నగల వ్యాపారంలో 35 సంవత్సరాలుగా అనుభవం ఉన్నట్లు వారు తెలిపారు. చిన్న వయస్సు నుంచి గోల్డ్ స్మిత్‌గా పని నేర్చుకొని కువైట్‌లో బంగారు నగల వ్యాపారం చేస్తున్నామని చెప్పారు. నాణ్యత గల బంగారు నగలను, ఆభరణాలను కడప జిల్లా, నగర ప్రజలకు అందుబాటులోనికి తీసుకువచ్చే ఆలోచనతో షోరూమ్ ం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వివాహాది శుభకార్యాలకు, పండుగలకు ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా మహిళలు నచ్చే, మెచ్చే అన్ని రకాల డిజైన్లలో బంగారు నగలు, ఆభరణాలు సరసమైన ధరలకే లభిస్తాయని వారు చెప్పారు. స్వచ్ఛమైన, నాణ్యమైన బంగారు నగలు కావాలనుకున్నవారు 'క్రౌన్ జువెలర్స్' ను సందర్శించి కొనుగోలు చేయవచ్చునని చెప్పారు. పూర్తి వివరాలకు 7377077090, 9701629733, 8099868222లలో సంప్రదించాలని కోరారు.





ఎం.సమీర్ ఖాన్, పి.ఖాదర్ ఖాన్, డి.ఫైరోజ్ ఖాన్

పొగాకు ఉత్పత్తుల వాడకం వల్లే కేన్సర్

వ్యాయామం, పౌష్టికాహారం, సక్రమమైన జీవనశైలితో దూరం.. నేడు కేన్సర్ వ్యాధి అవగాహన దినోత్సవం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

మన దేశంలో క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్న వారి సంఖ్య ఏటా పెరుగుతోంది. పొగాకు ఉత్పత్తుల వాడకం వల్లే 95శాతం కేన్సర్ వ్యాధి రావడానికి కారణమని ప్రముఖ కేన్సర్ వ్యాధి చికిత్స నిపుణులు డాక్టర్ జె.కిషోర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం క్యాన్సర్ వ్యాధి అవగాహన దినోత్సవం సందర్భంగా డాక్టర్ కిషోర్‌రెడ్డి 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ.. కేన్సర్ చికిత్సలో సహా యపడుతున్న న్యూక్లియర్ ఎనర్జీరేడియోథెరపీ అభివృద్ధికి కారణమైన ప్రయోగం చేసిన నోబెల్ బహుమతి గ్రహీత మేడం క్యూరీ జయంతిని పురస్కరించుకొని ప్రతిఏటా నవంబర్ 7న అంతర్జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవంగా జరుపుకుం టున్నా మన్నారు. 2021నాటికి మనదేశంలో 2.67కోట్ల మంది క్యాన్సర్‌బారిన పడ్డారని, వీరి సంఖ్య 2025 నాటికి 2.98కోట్లకు చేరుకుం టుందని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) అంచనా వేస్తోందని ఆయన తెలిపారు. ఏడు కేన్సర్‌తో ఎక్కు వగా బాధప డతు న్నారన్నారు. ఊపిరి తిత్తులు, బ్రెస్ట్, నోటి, గర్భాశయ, కడుపు, అన్న వాహిక, కాలేయ (లివర్) కేన్సర్‌తో అధి కంగా బాధ పడు తు న్నార న్నారు. జల, ఆహార, వాయు కాలుష్యం కారణంగా గత పదేళ్లుగా కేన్సర్ వ్యాధిబారిన పడే వారి సంఖ్య అధికం అవుతోందన్నారు. ఢిల్లీ వంటి మహా నగరాల్లో ఈ కాలుష్యాల వల్ల 20 సిగరెట్లు తాగి నంత ఎక్కువగా వ్యాధి వ్యాప్తి చెందుతోందన్నారు. మద్యపానం కూడా కేన్సర్‌కు కారణం అవుతోందన్నారు. పోషకాహారం బాగా తీసుకోవాలన్నారు. వెల్లుల్లి, అల్లం, పసుపు, మిరియాలు, దానిమ్మ, నారింజలకు క్యాన్సర్ ముప్పును తగ్గించే సామర్థ్యం ఉందన్నారు. మార్కెట్‌లో సులభంగా తక్కువ ధరకు లభించే కూరగాయలు కేన్సర్ నుండి రక్షిస్తాయన్నారు. టమోటా, పాలకూర, సొరకాయలు ఆహారంలో తీసుకుటే మంచిదన్నారు. పసుపునకు కేన్సర్‌ను చంపే గుణం ఉందన్నారు. శరీరంలో ఏ భాగా నికైనా కేన్సర్ సోకే ప్రమాదం ఉందన్నారు. మన దేశంలో అత్యధిక మరణాలు గుండె జబ్బుల తర్వా త స్థానం కేన్సర్‌దే అన్నారు. 45 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ కేన్సర్ పరీక్షలను స్కానింగ్ ద్వారా చేయించుకోవాలని సూచిం చారు. ప్రతి మూడేళ్లకోమారు నిర్ధారణ పరీక్ష చేయిం చుకోవడం ఉత్తమమన్నారు. కేన్సర్‌ను ప్రాథ మికంగా గుర్తించలేమని, చివరిదశకు వచ్చిన ప్పుడు బయట పడుతుందన్నారు. ముందుగా గుర్తిస్తే వ్యాధి నుండి త్వరగా బయట పడొచ్చని ఆయన వివరించారు. 1 నుండి 4వ దశకు 6 నెలల నుండి సంవత్సర కాలంలో కేన్సర్ గడ్డ పెరుగుతుందన్నారు. నియం త్రణ లేకుండా పెరిగే కణజాలం గడ్డను కేన్సర్ అంటా మన్నారు. వంశపారంపర్యంగా కూడా కేన్సర్ వ్యాధి సోకుతుందన్నారు. క్రమం తప్పని వ్యాయా మం ద్వారా 10శాతం తగ్గిం చవచ్చ న్నారు. సేం ద్రియ ఎరువుల వాడకం మంచి దన్నారు. క్రమ శిక్షణా యుతమైన జీవ నంతో కేన్సర్‌ను దూరం చేయవచ్చని డాక్టర్ కిశోర్‌రెడ్డి సూచించారు.

డాక్టర్ జె.కిషోర్‌రెడ్డి

సిఎం కక్ష పెంచుకోవడం బాధాకరం

ప్రజాశక్తి - చక్రాయపేట

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి సొంత జిల్లాపై కక్ష పెంచుకోవడం చాలా బాధాకరమని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ఉన్న కరువు పరిస్థితిని సోమవారం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రంపై కసి, జిల్లాపై కక్ష, సొంత నియోజకవర్గమైన పులివెందులపై పగ పెంచుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని 18 జిల్లాలోని 449 మండలాల్లో కరువు విలయతాండవం చేస్తుంటే కంటి తుడుపు చర్యగా కేవలం 7 జిల్లాలో 103 మండలాలను మాత్రమే కరువుగా ప్రకటించడం శోచనీయమన్నారు. కడప జిల్లాలో 35 మండలాల్లో కరువు రక్కసి ఉండగా ఒక మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించక పోవడం దారుణమన్నారు. గోపవరం మండలంలో 72.20 శాతం తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ దాన్ని కూడా కరువుగా ప్రకటించలేదన్నారు. పులివెందుల నియోజకవర్గంలోని 7 మండలాల్లో కరువు తీవ్రంగా ఉందన్నారు. కానీ ఒక్క మండలాన్ని కరువు మండలంగా ప్రకటించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి, కరువు సహాయక చర్యలను చేపట్టాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధృవవకుమార్‌రెడ్డి, బాలం సుబ్బరాయుడు, ఉత్తన్న, అమర్ పాల్గొన్నారు.

పంట పొలాలను పరిశీలిస్తున్న తులసిరెడ్డి, నాయకులు

ఎండిపోయిన పంటలను పరిశీలిస్తున్న ఎంవిఎస్ నాగిరెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

దెబ్బతిన్న పంటల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దముడియం

మండలంలో వర్షాలు లేని కారణంగా పంటలు ఎండిపోయి వ్యవసాయ అనుబంధ రంగాలు పూర్తిగా దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వర్షాలను ఆశించి పంటలను వేసిన రైతులకు ఈ ఏడాది నిరాశ మిగిలింది. మండలం మొత్తం సాగు చేసిన పంటల్లో కంది పంట రెండు వేల ఏడు వందల హెక్టార్లు, ప్రత్తి ఎనిమిది వందల హెక్టార్ల, జొన్న పదిహేను వందల హెక్టార్ల సాగు చేయగా మిరప పద్దెనిమిది వందల హెక్టార్ల రైతులు సాగు చేశారు. అయితే మండలంలో వర్షపాతం జాడే లేకపోవడంతో మిరప పంట పూర్తిగా దెబ్బతింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎన్‌విఎస్ నాగిరెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఉలవపల్లె గ్రామంలో ఎండిపోతున్న పంటలతో పాటు మిరప పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ పంటల పరిస్థితిని వివరించారు. నష్టపోయిన రైతులకు తగు న్యాయం చేస్తారని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి రైతులకు భరోసానిస్తూ మాట్లాడారు. రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికలు పంపాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జమ్మలమడుగు మార్కెట్ యార్డు చైర్మన్ పి.రమణారెడ్డి, ఉలవపల్లె గ్రామ రైతులతోపాటు మండలానికి చెందిన పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని పొట్లదుర్తి గ్రామంలో ఎండుతున్న మినుము, కంది, మిరప పంటలను సోమవారం రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పరిశీలించారు. వర్షాలు కురుస్తాయని ఆశతో మినుము, కంది వంటి పంటలు సాగు చేశామని వర్షాలు లేక ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బుడ్డ శనగ సాగుకు భూములను సిద్ధం చేసి ఉంచామని గ్రామ రైతులు వారి దృష్టికి తెచ్చారు. పంట పొలాలను పరిశీలించి, నియోజకవర్గంలో మొత్తం దెబ్బతిన్న పంటల నివేదిక తయారు చేయమని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ ఎడ్లకు మొదటి బహుమతి

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు మండలం ధరణి తిమ్మాయపల్లె గ్రామంలో అవధూత కొండయ్యస్వామి జన్మదిన వేడుకల సందర్భంగా రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను నిర్వహించారు. జాక్‌పాట్ విభాగంలో తెలంగాణ రాష్ట్రం హైదరబాద్ పట్టణం కూకట్‌పల్లికి చెందిన సజ్జా హాస్య చౌదరి ఎడ్లు 2854.04 అడుగుల లాగి మొదటి బహుమతి రూ.3 లక్షలు, ఒక పేయ దూడను గెలుచుకున్నారు. రెండవ బహుమతిని గుంటూరు జిల్లా కుంచనపల్లే గ్రామానికి చెందిన పులగం తిషజ్ఞ జస్విత‌రెడ్డి ఎడ్లు 1891 అడుగులు లాగి రూ.2 లక్షలు కైవసం చేసుకున్నాయి. ప్రజలు అధిక సంఖ్యలో బండలాగుడు పోటీలను తిలకించేందుకు హాజరయ్యారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

- సిపిఎం నాయకులు శివనారాయణ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

రాష్ట్రంలో అసమానతలు లేని అభివృద్ధిని సాధించాలంటే ముందు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని సిపిఎం జమ్మలమడుగు కార్యదర్శి వీరణాల శివనారాయణ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎన్జీఓ కార్యాలయంలో గోడపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన చట్టంలోని హామీల సాధన కోసం, అసమానతలు లేని రాష్ట్ర అభివృద్ధికి, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు ఈనెల 15న జరిగే సిపిఎం చలో విజయవాడకు ఇంటికి ఒకరు ఊరు నుండి ఒక బండితో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ప్రసాద్, ఓబులేసు, స్వామి, మారి పాల్గొన్నారు.

8న విద్యా సంస్థల బంద్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తి చేయాలని, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేట్ పరం చేయొద్దని ఈనెల 8న జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్, ఎస్ఎఫ్ఐ ప్రొద్దుటూరు పట్టణ కార్యదర్శి సురేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, ఏఐవైఎఫ్ జిల్లా అద్యక్షులు దస్తగిరి పిలుపినిచ్చారు. **చాపాడు :** కడప ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయాలని విశాఖ ఉక్కును పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8న రాష్ట్రవ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దు రాహుల్ కోరారు. సోమవారం మైదుకూరులో ఆయన మాట్లాడుతూ మూడు శంకుస్థాపనలు, నాలుగు పునాదులు వేశారు కానీ కడప ఉక్కు పరిస్థితి అలాగే ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రసాద్, ఎస్ఎఫ్ఐ నాయకులు అభిరామ్, పవన్ పాల్గొన్నారు. **బ్రహ్మంగారిమఠం :** కడప ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయాలని, విశాఖ ఉక్కును పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8న జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గోడపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు కలివెల రాజశేఖర్, ఎర్రంపల్లి అజయ్, నాయకులు హర్షవర్ధన్, విద్యార్థులు పాల్గొన్నారు. **పోరుమామిళ్ల :** జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 8న రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న విద్యాసంస్థలు బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం మధ్యాహ్నం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బంద్ పోస్టర్స్ విడుదల చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి, మండల నాయకులు జనార్ధన్, కరిష్మా, వీరకుమారి, మహాలక్ష్మి, గీత పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రిలో వైద్యసేవలు రోజురోజుకూ మెరుగవుతున్నాయని, వీటిని పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి కోరారు. స్థానిక ప్రభు త్వాసుపత్రిలో రూ.3 కోట్లతో ఏర్పాటు చేసిన బాలభవిత కేంద్రాన్ని సోమ వారం ఆయన ప్రారం భించారు. అనం తరం ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రిలో ఆరోగ్యాన్ని కాపాడే విషయంలో మంచి ప్రగతి సాధిస్తున్నామన్నారు. నాలుగురోజుల క్రితం రక్తపరీక్షలో మెరుగైన సేవలు అందించేందుకు ల్యాబ్‌ను ప్రారంభించామన్నారు. 0 నుండి 18 సంవత్సరాల వయసు వరకు పిల్లల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడే బాలభవిత కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ఈ కేంద్రంలో పిల్లల మానసిక, శారీరక రుగ్మతలకు చికిత్స ఉంటుందన్నారు. ముందుగా 'ప్రజాసంకల్పయాత్ర' పేరుతో జగన్ పాద యాత్ర పూర్తి 6 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని వైయస్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి, కమాల్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మిదేవి, పోరెడ్డి నరసింహారెడ్డి, కాకర్ల నాగశేషారెడ్డి, జింకా విజయలక్ష్మి, కొండ ధనలక్ష్మి, మల్లికార్జున్‌రెడ్డి, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలభవిత కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు

ప్రజలతో మమేకం కావాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ప్రజలతో మమేకమై అధికారులు ఉండాలని మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ పరిపాలన కార్యదర్శులు, నోడల్ అధికారులతో ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఆయుష్మాన్ భారత్ పథకంలో వాలంటరీ ద్వారా ఇకెవైసి చేయించాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ అర్హులైన వారికి అవి అందేలా చూడా లన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని వార్డు సచివాలయ పరి పాలన కార్యదర్శులు, నోడల్ అధికారులు , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపిలో 10 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎర్రగుంట్ల మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య నగర్‌కు చెందిన 10 కుటుంబాలు సోమవారం జమ్మలమడుగు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వీరికి భూపేష్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాద రంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ వైసిపి ప్రభుత్వంలో పేద, మధ్య తరగతి ప్రజలు జీవించే పరిస్థితి లేదన్నారు. ఈ ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని, దీనికి సంకేతంగానే పలు వురు టిడిపిలో చేరారని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో గోగుల వెంకటేష్, సుబ్బారాయిడు, సాయికుమార్, సుబ్బారాయిడు, కేశవ, బాలు, మాధవ్, మల్లి, ప్రేమ్, ప్రభుతోపాటు పలువురు ఉన్నారు. కార్యక్రమంలో రమేష్‌రెడ్డి, సంజీవ రెడ్డి, సేట్, మల్లికార్జున్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీలో చేరినవారితో భూపేష్‌రెడ్డి

టిడిపి ప్రభుత్వంలో మహిళలకు ప్రాముఖ్యత

టిడిపి ప్రభుత్వంలో మహిళలకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉండేలా మేనిఫెస్టో రూపకల్పన ఉండబోతుందని జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మహాత్మా నగర్‌లో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించారు. టిడిపి ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ప్రతి గడపకు తిరుగుతూ మహిళలకు రాబోయే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ప్రాముఖ్యత ఇస్తూ సంక్షేమ పథకాల అమలును ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎర్రగుంట్ల మండలం ఇన్‌ఛార్జి జయరామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, నాయకులు నిడ్జి షరీఫ్, లాడ్జి అంకిరెడ్డి, రమేష్ నాయుడు, సోమాచారి, బియ్యం బాషా, కొండారెడ్డి, రమేష్‌రెడ్డి, సేట్, సంజీవరెడ్డి, బయపురెడ్డి, సూరి, టైలర్ మాబు, మల్లికార్జున్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

ప్రజాశక్తి - వేంపల్లె

దీపావళి సందర్భంగా టపాకాయల దుకాణాలు పెట్టే లైసెన్సుదారులు నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో పోలీసులు, విద్యుత్, ఫైర్ అధికారులతో ఆయన దుకాణాదారులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ టపాకాయలు పెట్టే దుకాణాలకు పోలీసు, ఫైర్, విద్యుత్, రెవెన్యూ అధికారుల అనుమతి ఉండాలన్నారు. నిబంధనల మేరకు దుకాణాలు పెట్టుకోవాలని కోరారు. అధిక ధరలకు విక్రయించరాదన్నారు. సమావేశంలో సిఐ చాంద్ బాషా, ఎస్ఐ తిరుపాల్ నాయక్, ఫైర్ అధికారి కృష్ణమూర్తి, ఆర్ఐ లోకేష్, విద్యుత్ జెఇ చంద్రశేఖర్, రెవెన్యూ అధికారులు, టపాకాయలు లైసెన్సుదారులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు : కడప

E.P.No. 16/2023

O.S.No. 126/2016

కుమ్మరకాల్వ గంగయ్య, తండ్రి కె.పెద్దన్న, వయస్సు సుమారు 64 సం॥లు, ప్రస్తుత నివాసం, డోర్‌నెం.13/313-జె, గాంధీ రోడ్డు, వేంపల్లె టౌన్ & పోస్ట్, కడప జిల్లా.

...వాది

Vs

శ్రీమతి ఇసవత్ సోనాలమ్మ అలియాస్ మున్నాభీ, భర్త ఐ.తిరుపాల్ నాయక్, వయస్సు 47 సం॥లు, హిందు కులం, గృహిణి, నివాసం డోర్‌నెం.1/587, రాజీవ్‌గాంధీ నగర్, కడప సిటీ.

...జె.డి.ఆర్. నెం.2/రెస్పాండెంట్ నెం.2

2వ రెస్పాండెంట్‌కు నోటీసు

పై కనిన డిక్రీ హోల్డరు (ప్రతివాది) ఇ.పి. షెడ్యూలు ఆస్థిలో కనిన ఆస్థిని స్వాధీన పరచమని పై కనీన రెస్పాండెంట్స్ పైన ఇపిని సలిపియున్నారు. కావున పై కనీన రెస్పాండెంట్ నెం.2 పై కనీన రాజశ్రీ కోర్టులో 10.11. 2023న ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి అభ్యంతరములు తెలుపుకొనవలయును. లేనంతట మీ పరోక్షమున తీర్మాణం చేయుదురని ఇందుమూలకముగా తెలియజేయడమైనది.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఎమ్.సుధాకర్ బాబ్జీ

అడ్వకేట్,

కడప.

IN THE COURT OF THE HON'BLE Addl. SENIOR CIVIL JUDGE, KADAPA

I.P.No. 58/2023

Velpucherla Siva Maheswar Reddy, S/o. Sada siva Reddy, Hindu, aged 30 years, residing at Thipparajupalle Village, Pendlimarry Mandal, Kadapa District, (Aadhar Card No. 3543 2846 0298), Cell: 9493072222.

...Petitioner

Vs

1. Nimmakayala Rama Subba Reddy, S/o. Subba Reddy, Hindu, aged about 52 years, Correspo ndent of Vivekananda School, Kamalapuram Village and Mandal, Kadapa District, Cell: 9959456649.
2. Puri Nagendra Reddy, S/o Chinni Reddy, Hindu, aged about 50 years, Resident of Kopparonipalli Village, Kamalapuram Mandal, Kadapa District, Cell: 9949376650.
3. Y. Sreenivasulu, S/o Venkata Kondanna, Hindu, aged about 55 years, Resident of D. No. 9/116; Yerramukkapalli, Kadapa City and District, Cell: 9440772179.
4. V. Sidda Reddy, S/o Sidda Reddy, Hindu, aged about 45 years, residing at Thipparajupalle Village, Pendlimarry Mandal, Kadapa District , Cell: 8019569187.
5. V.Obul Reddy, S/o Yerikala Reddy, Hindu, aged about 49 years, residing at Thipparajupalle Village, Pendlimarry Mandal, Kadapa District. Cell: 7386685894.

...Respondents

నోటీసు

పైన తెలిపిన పిటిషన్‌ను పిటిషనర్ పై కోర్టులో దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్ నందు ఎటువంటి ఆక్షేపణ లు వున్న యెడల సదరు కోర్టు నందు వాయిదా రోజున అనగా 16.11.2023వతేదీన ఉదయం 10.30 గంటలకు మీరు స్వయముగా గాని వకీలు ద్వారా గానీ మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీపై పరోక్షముగా తీర్మా నించబడును.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

పి.గంగాధర్, B.Sc., B.L.,

అడ్వకేటు,

కడప.